కాశీయాత్ర చరిత్రము

13372

శ్రీ

కుమమూర్తిసాక్షిశతకము.

[illegible] ఆస్థాన కవులగు

శ్రీ శ్రీ శ్రీ సవాయి రాజా శ్రీ [illegible]

[illegible]

[illegible]

[illegible] నారాయణరాయకవి

[illegible]

అమ్మాపురము.

[illegible]

[illegible]

[illegible]

రాజమహేంద్రవరము.

1924.

[సర్వస్వామ్యసంకలితము] [వెల రు 0—4—0 అ.

శ్రీ

కురుమూర్తిస్వామినే నమః

శ్రీ కురుమూర్తినాథ శతకము.

—:0:○:0:○:0:—

శా॥ శ్రీరామామణి కౌస్తుభప్రభలతో సింగారముం జూప, నీ
శౌరా రాజీవదళాక్ష భూరమణి పార్శ్వంబుల్ భజింపం దయా
క్షీరాంభోనిధి భక్తహృత్కమల సుస్థేమాభిసంవాసి వై
దౌరా శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో! ౧.

మ॥ తొలినా సోమకుఁ డెల్ల వేదములఁ దా దుర్బుద్ధియై ముచ్చిలం
బలిమై యాతని వెంబడింప నతఁడు న్వారాశిలోఁ డాఁగ; నా
ఖలునిం దుంచియు మత్స్యరూపమున వేఁ కన్వేదముల్ గాంచునిం
దలఁతున్ శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨.

శా॥ క్షీరాబ్ధి న్మథియించి యం దమృతము న్సేవింప దైత్యుల్సురల్
మేరుత్తుంగనగంబు కవ్వముగ నిర్మింపం గఁ గాకోలపున్
ఘోరజ్వాలలఁ జూచి యదిరిపడలన్ గూర్మంబవై యెత్తినా
వౌరా శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. 3.

మ॥ అవనిం బాపగఁ జుట్టి నీరధి హిరణ్యాక్షుండు గ్రోయంగ నా
దివరాహాంబువుగాఁగ బంటు భువి నుద్ధింపఁగా నెత్తి దా
నవునిం జంపియు సర్వలోకభరణానంతక్రియం జూపినా
వవురా శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౪.

మ॥ నరసింహుండవుగాఁగ కంబమున జన్మంబంది ప్రహ్లాదునిం
గరుణంగావ హిరణ్యకశ్యపుని వీఁకం జీల్చి చెండాడు నీ
పరమం బద్భుతమైన రూపమును భావంబందునూహింపఁగాఁ
దరమా నా కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౫.

మ॥ తనభోగంబులు దానముల్గనుచు విస్తారంబు గర్వింపఁ వా
మనరూపంబున మూఁడు పాదములు నేమానన్ బలిన్వేఁడి, యం
తనె విశ్వంబున నిండి త్రొక్కితివి పాతాళంబునుంజేర, నా
తని నోయీ కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౬.

మ॥ ఇనవంశంబునఁబుట్టి దాశరథివై యిష్టిందగంగాచి, సీ
తను బెండ్లాడియుఁ దండ్రి యాజ్ఞనడవిం ధైర్యంబుతోఁజొచ్చి భా
ర్యను గొంపోయిన రావణాసురుని శీర్షంబుల్దగంద్రుంచితీ
వనువొప్పంగురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౭.

మ॥ ఇలనే వేళల ధర్మహాని యగుచున్ హెచ్చౌనధర్మంబు నే
ర్పలరన్ సృష్టిని గొంచు నప్డు సుజనాహ్లాదంబుఁజేకూర్చి, దు
ష్టులశిక్షించి జగంబుఁ బ్రోతునను కృష్ణుం బార్థమిత్రు న్నినుం
దలఁతున్ శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౮.

మ॥ బలరామాకృతితోడఁ గృష్ణునకు సౌభ్రాత్రంబుజూపించి, చే
హలముంబూనుచు, భూమిసస్యవతియై యానందముంబొందున
ట్టుల దుష్టుల్లయమొందునట్టులను నాటోపంబునన్నిల్చు నిన్
దలఁతున్ శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౯.

మ॥ గురునిన్ హేడాకరుండు చంపెనను నా క్రోధంబున న్సర్వభూ
వరులంజంపఁగఁ బూన్కితోఁ బరశువుంజేపట్టి, నిఃక్షత్త్రమౌ
సరణింజేసియు బ్రాహ్మ్యమున్నిలుపు నీ సామర్థ్యమెన్నంగ నా
తరమా నా కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౦.

ములను పరిపాలించువాఁడా; దాసాగ=దాసులపాలిటికొండా; మాపా=
లక్ష్మీనాథా; దాస, ఆగారి, సద్ధామ=దాసులకు ఉనికిపట్టగు శ్రేష్ఠమైన
వైకుంఠమునందుండువాఁడా; సామనిధానిగా=సామవేదమునకు నెలవగు
నట్లు (అనఁగా సామగానలోలుఁడవై,) లేదా సౌమ్యమైన మార్గమునందు;
మాగరిమన్=లక్ష్మియతిశయించునట్లు; నీపని, సరిగా, సాగనీ; ఈసారి=ఈప
ర్యాయము; నీసాని=నీ భార్యయైన లక్ష్మి; సమపథంగా=చంచలమార్గమును
వదలి తిన్ననిమార్గమున ననుసరించుచుండునట్లు; మఱి=ఇంక; దారి=నిన్ను చే
రఁగలమార్గము; సదా, ఆదరమొప్పన్=ఎప్పుడును దయఁగలిగినవాఁడవై; మా,
దరి, గానీ=మాకు చేరువయగునట్లు చేయుము.

శా॥ స్వర్ణస్తేయము, బ్రహ్మఘాతము, సురాపానంబు, గోహత్యయున్
వర్ణాచార విసర్జనంబు గురునిందా ఘోరపాపంబులన్
పూర్ణంబౌ భవదీయభక్తివలనంబోఁ ద్రోయనౌ నో దయా
పూర్ణా, శ్రీ కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౫౯

శా॥ చేతంబంకముఁబట్టి మైనికడుగన్ సిద్ధించునే శుద్ధి? చే
జేతంబాపముచేసి నీటమునుఁగన్ జేకూరునే పుణ్యమున్
జేతంబందు విశుద్ధికావలయు ని స్సీ! బాహ్యవేషంబదే
లా? తండ్రీ!, కురుమూర్తినాథ!! సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. ౬౦.

శా॥ డబ్బీయంగను పాపపంకమది కట్టా! పోవునే? యేలత
బ్బిబ్బుల్? డబ్బున గల్గు పుణ్యమది తా వేటౌను; పాపంబునుం
ద్రొబ్బనార్దది పోవఁద్రోయునది నీతోరంపు సద్భక్తియౌ
నబ్బా శ్రీ కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౬౧.

మ॥ కడుగంబోవుటకేమి పాపమది పంకంబో; జలంబందుఁ దా
విడిపోవంగను నంటిముద్దయొ; కటా! వెఱ్ఱుల్ జనుల్, దానిబో

విడువంజిత్తము శుద్ధిచేయవలె, నీ పేరన్నదా ధర్మము
న్నడుపంగాఁ గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౬౨.

శా॥ పాపంబుల్పదివేలుచేసినను నీ పాలంబడన్వచ్చి, నీ
పాపఘ్నంబౌనామమాకర్ణించెదను కడు పశ్చాత్తాపముంబొంది, నీ
కాపద్బాంధవనామమున్నదియె కాదా? బ్రోయఁగా రాదె హృ
త్తాపంబుం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౬౩.

శా॥ చేసేతం బొనరించినాఁడ నఘముల్ చెప్పంగ రానన్ని, నే
నీసాన్నిధ్యమునందె తప్పుపలుకుల్ నిత్యంబు భాషించితిన్
గాసింబెట్టకుమయ్య, బుద్ధిగలిగెం గారుణ్యమూర్తీ! భవ
ద్దాసుండన్ గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౬౪.

శా॥ నీపాలంబడి నీవె దిక్కనుచు నే నిక్కంబుగా నమ్మితిం
గాపాడంగలవాఁడ వీవె మఱి యొక్కండెవ్వఁడున్ లేఁడుః నా
పాపంబుల్పడద్రోసి, భక్తికుదురై వర్ధిల్ల పోఁ బ్రోయుము మా
నాపాల్టిం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౬౫.

మ॥ అవనీభారముఁ ద్రోయువాఁడవని నిన్నామ్నాయముల్ సేయుసం
స్తవముల్ కేశవ, సారహీనమగు నాసంసారభారంబుఁ ద్రో
యవదేమీ, యది నీకు లెక్కయగునే యార్తిన్ దయన్నాత్మనెవ్వఁ బూ
నవుగానీ, గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౬౬.

మ॥ ఇదిగో రేపును మాపు నిల్లిదిగో నే నిత్తుంగదా యంచు నో
ప్పిదమౌమాటలఁ జెప్పి తప్పికొనఁగా వేమంబులంబూననే
ల? దయన్ముక్తిని గూర్ప మిప్పుడిఁక లేరా? దాతలున్నారులే
యనుమాటౌ, గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౬౭.

మ॥ అహివే నిత్యము శయ్యగాఁ దనర, సత్వాహారుఁడే యెప్పుడు
న్వాహాయింపఁగ, ఫణిహారుఁడున్నఖుఁడుగా వర్ధిల్లునీకబ్బెనే

మ॥ కరుణామూర్తివిగాఁగఁ బుట్టియు జగత్కల్యాణముంబొంచె, ని
ద్ధరభూతాళికి హింసఁబాపుచు, నితాంత ప్రేమవ్యాపింప, సు
స్థిరకీర్తిన్వెలయించు బుద్ధు నిను నేఁ జేయెత్తికీర్తించెద
న్వరదా శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౧.

మ॥ ధరలో మ్లేచ్ఛకిరాతజాతులు మదోద్ధత్యంబునన్ హెచ్చి, చె
చ్చెరహింసించెదు నాఁడు కల్కివయి వాసింబుట్టి యాదుష్టులం
దురగారూఢుఁడవై యడంపఁగల నీ దోర్వీర్యము న్మెచ్చెదం
బరమేశా కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౨.

మ॥ కృతకావాసములీజగంబులుగ లోకేశా, వినిర్మించి యొ
త్తితి రూపంబుల వెన్నొ; భూతములరక్తింబట్టి యాడించి తా
కతలెల్లన్వివిన సద్భుతంబు లిది నిక్కంబింక నీ కిచ్చెద
న్నతులన్ శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౩.

మ॥ మకరాక్రాంతగరినాథుఁడేడ్వఁగరుణ న్మన్నించి లక్ష్మీశ, నీ
వొకనిన్వొంతును బిల్వ వాయుధము నీ వొక్కంతుఁజేపట్టి వో
యకలంకా! పరుగెత్తినావు, వడి నీ యవ్యాజమౌ ప్రేమ మి
న్నకదా శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౪.

మ॥ మృగయాసక్తుఁడు, మాంసభక్షకుఁడజామిళుండు, దుర్మార్గవృ
త్తిఁగడున్బ్రహ్మణతేజమున్విడచి, ప్రీతింబుత్రు నారాయణుం
దగఁబిల్వన్మృతివేళముక్తిఁగడు శ్రద్ధంగూర్చి కాపాడితో
నగధారీ కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౫.

మ॥ అకలంకంబులు నీ గుణంబులు, సమస్తాశావకాశప్రబో
ధకముల్నీచరితంబులు, లార్తజన సంత్రాణైకదక్షుంబులో
నిఁక నీపజ్ఞలు, నీదయారసముఁ దా హృద్రోగముల్బాపఁబ
థ్యకరంబౌఁ గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౬.

మ॥ జగముల్నాటకరంగముల్ జవనికల్ శశ్వద్విలాసప్రభా
ధగితాహర్నిశ, లందులోఁగలుగు భూతవ్రాతముల్ పాత్రముల్
తగనీవందులఁ గర్మ సూత్రములఁ జేతంబట్టి యాడింపఁగాఁ
దగుదౌరా గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౭

శా॥ ఈ సూర్యుండును తారకల్ శశియుఁ దా మెవ్వానియాజ్ఞన్ భువిన్
భాసిల్లంగ నొనర్తు, రెవ్వని ప్రభుత్వంబుఁదలంగాల్చి వి
శ్వాసంబుం బ్రకటింతు రట్టినిను భావంబందు జింతించు నీ
దాసుండం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. ౧౮

మ॥ కరమందొక్కటి బొంగరంబు తిరుగంగా గారడీవాఁడు బొం
గరములొక్కన్నిటిఁద్రిప్ప నభ్రముగఁ బ్రక్క, నీమ్మీద, క్రింద; నమ్మహా
త్తరమౌ గారడి నీది, భూభువనముల్ తైతక్కమంచాడు నీ
యరచేతం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. ౧౯

మ॥ అమిత ప్రాభవయుక్త! కంఠమున నిత్యంబున్ ధరింతీవు హా
రముగా భూభువనాళి నాఁ బరగు నా రత్నంబులంగాని, యి
ష్టము లేదేనియుఁ బాఱవైచెదవు నిచ్చా సూత్రముందొరించి ర
త్నము లెల్లం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. ౨౦

మ॥ అణువైయుండియు నంతటన్వ్యాలసి బ్రహ్మాండాంతమున్నిండు నీ
గుణమత్యద్భుత, మందుచేతగద యోగుంబాగు నీక్షించి ర
క్షణముం జేతువు చీమనేనుఁగువలె న్సర్వప్రపంచంబు వి
న్ననువొప్పంగురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౧

మ॥ అతులాకారముతోడ లోకములనా యాదిత్యుఁడున్ రోహిణీ
పతియుంగన్నులుగాఁగఁ జూచుచుఁ బ్రభుత్వంబుందగందాల్చి, యు
ద్ధతి దుష్టాళినడంచి సజ్జనులసంతాపంబుఁబోఁగొట్టును
న్నతినెంతుం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౨

మ॥ కొలువంగావలె నొక్క సద్గురునిఁ గోర్కెల్మీఱ సేవింపుచున్
వలవంగావలె నొక్కతె న్సతిని విశ్వాసంబు సెంపొందఁగాఁ
దలపంగావలె నొక్కదేవుని నినున్ ధ్యానించి సద్భక్తి ని
ర్మలుఁడై శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౩.

మ॥ ఉపకారంబులుచేయువారు ధరలో నున్నారు వారేల? ప్ర
త్యుపకారంబొ, యశస్సొ, సేవయొ, ధనంబో కోరువారేగదా!
విపరీతంబుగ నీవు ప్రత్యుపకృతి న్వేడంగఁ బోవెవ్వ భ
క్తపరా శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౪.

మ॥ కలికాలంబదివచ్చె, ధర్మమును తగ్గంజొచ్చెఁ, బాపంబులుం
గలయన్ హెచ్చయి మించఁజొచ్చె, నిఁకమార్గంబెద్దిలోకాళికిం
చొలయన్మక్తిని గూర్తు దీక్షఁగొని నామోచ్చారణ న్నిన్నె నే
తలఁతున్ శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౫.

మ॥ తిరమౌ భుక్తిని, భక్తి, ముక్తి, ననురక్తింగూర్చి, నీపూజకున్
గరముల్, నిన్ స్మరియింపజిహ్వ, కనఁగా కన్నుల్, సదాసేవకై
పరమేశాయొడలెల్ల, యర్పణగఁగూర్పన్ బుద్ధినాకీయ నీ
కరుదౌనా, కురుమూర్తినాథ! సురవంద్యా! పాహి,పాహి, ప్రభో. ౨౬.

శా॥ ఎన్నోజన్మములెత్తినాను తుదకెట్టెట్లో మనుష్యుండనై
పున్నెంబంచును పాపమంచెఱిఁగితిం బున్నెంబు నీకబ్బె, నా
కెన్నండు న్సదసద్వివేచనయు సద్వృత్తంబుఁ జేకూర్పవో
యన్నా, శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహి,పాహి, ప్రభో. ౨౭

మ॥ అకలంకా వినుమయ్య, దాసులకు నే నత్యంతదాసుండ, నా
శ్వికతన్ లోకములెల్లఁ జాటెద భవ ద్విఖ్యాతిదేవేశ! నే
నిఁక నిన్నే కొలుఁతు న్మనంబునను నిన్నే నిల్పి భావింతు నా
యకవర్యా! కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౮

మ॥ భరమై తోఁచెఁ గుటుంబరక్షణము, నా పాలైన్నఁగానేర, నా
ర! రహిన్ లోకకుటుంబివై యెటుల సర్వంబున్ భరింతీవు? రా
జీరమామాతయు నోర్పుతో నెటులఁదా నింపుంబ్రమోదంబు, న
య్యారె నేఁగ్వె కురుమూర్తినాథ! సురవంద్యా! పాహి,పాహి, ప్రభో. ౨౯.

మ॥ మృతియో, జన్మమొ, యేదిమేలో యది యేరీతిన్విధింపంగ; స
ద్గతియో, దుర్గతియో, విధించుటయు నిక్కంబేరికిన్ శక్యమే?
మతి నిన్నుం దిరమొప్ప నిల్పియిటు సంసారంబు సాగింతు నా
యతితో శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. 30.

మ॥ కరుణాళుండవు నీవటంచు నరుఁ డేకాలంబు దుర్మార్గుఁడై .
చరియింపం దయఁ జూతువో కొ, తనదౌష్ట్యంబుం దొలంగించియు
ద్ధురభక్తిన్నిను జింతచేసియును నీతో నుండిసంగాని యో
వరమిత్రా, కురుమూర్తినాథ సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. 3౧.

మ॥ కలుషంబుల్పదివేలుచేసినను నొక్కండెవ్వఁడో నిల్చిపా
పులపాపంబులమీఁద వైచుకొనుచున్ బూముల్ యథార్థంబులే?
యిలసన్మార్గముఁబట్టి పూనవలె లోకేశా భవత్పాదమం
దలి భక్తిం గురుమూర్తినాథ సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. 3౨

శా॥ ఎవ్వండో వినెనంట యాజ్ఞల, నతండే శాసకుండంట, తా
మవ్వాని న్విసకున్నఁబాపులఁట, నీధ్యానంబు చే పట్టువాఁ
డెవ్వాఁడైనను ముక్తినిచ్చెదవు, నీకీశాప్రపంచంబుఁదా
దవ్వా నా కురుమూర్తినాథ సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. 33

మ॥ సకలాధారుఁడ వీవనంతుఁడవు, శశ్వత్కల్పసంస్థాయివా
దిఁక నేబాపిని, మర్త్యుఁడం, జడుఁడ, నిం కెట్లబ్బు? జీవాత్మకో
యకలంకా పరమాత్మకైక్యమది యత్యంతంబు సంస్కారమం
దకయున్నం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. 3౪

యహివైరీ, సహవాసదోషము ద్విజిహ్వత్వంబు ? మన్నింపుకే
దహరా శ్రీకురుమూర్తినాథ ! సురవంద్యా ! పాహిపాహి, ప్రభో. ౧౮

శా॥ శ్రీయుక్ భూమియుఁగల్గి యిష్టజనసంసేవానుమోదుండవై
మాయ ల్కర్మములం జెఱుంగక, దయన్మన్నించి నీవిమ్మనన్
మాయల్వన్నుచు నర్చకుంను నిను దా మన్నింపఁడే మింతయు
న్యాయంబా, కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౯

శా॥ ఏమోయొప్పుటుంచుఁ జేరితినిగానీ, యెంగిలిందించు, న
త్యామోదంబున నడుక్కలన్మెసవి, శూద్రాన్నంబు భక్షించు గో
స్వామీ, యే మొసఁగంగలాఁడ వికఁ నాశ న్నిన్ను సేవింతు నా
నామూర్తీ, కురుమూర్తినాథ ! సురవంద్యా ! పాహిపాహి, ప్రభో. ౨౦.

మ॥ తగునీ వెల్లవరంబులంగొనఁగఁదాత్పర్యంబునందాచితి
న్మఁగఁడా వేఱుగనుండు రా యనెను నీమాటల్ యథార్థంబులం
చొగి నే నెట్లు నమ్మఁగావలయు; నా మోక్షంబుకోరించుటల్
తగునా శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౧.

శా॥ లేరాయంచును జుట్టు పట్టుకొనుచున్ లేపెంచుఁదామీఁదికిన్
బోరాయంచు నఘోగతింబడఁగఁ ద్రొబ్బన్; నీసతిన్నమ్మఁగా
దౌరా మాధవ, యెట్లు చంచల వశంబై యుండఁగా నేలెదో
దారన్ శ్రీకురుమూర్తినాథ ! సురవంద్యా ! పాహిపాహి, ప్రభో. ౨౨.

శా॥ ఆశారాతుసికుక్షిదొడ్డది సమస్తాశాప్రభుత్వంబునుం
గ్లేశంబొందియు ద్రిమ్మఁగాఁదివురు గానీ, దాన సౌఖ్యంబు లే
దీశా నీపదచింతనంబున నరుం డేవేళ నానంద సం
కాశుండౌఁ గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౩.

మ॥ ఒకఁడున్నంబది యుంచునుం బదియు, దా నున్నంత నూఱుంచు నం
తకు వేయుంచును, లక్ష, కోటియు, మహా ధాత్రీశ్వరత్వంబు, ని

ట్లోకయింతేనియుఁ దృప్తియో, సుఖమొ? సేవ్యున్నిన్ను సేవింపఁగా
నొకయున్నం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౭౪.

మ॥ దయతో నాకును నిచ్చినావుగద సంతానంబు నుద్యోగమున్
ప్రియముం జూపెడిభార్య నాప్తులను, కానీ, చిత్తమున్నిల్పనీ
పయి నొక్కింత విరామమీయవు దయావార్ధీ ప్రసాదింపుము
వ్యయ, యీశా, కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౭౫

మ॥ మనసారన్నిను జింతసేయక మహాత్మా, రిత్తలౌమాటలన్
గొని యాడంగను, పూవులన్ ఫలములం గూర్పంగ నేలా వృధా
యని మూఢుల్తలపంగఁబోవరు, ఫలం బట్లేకదా యబ్బెడున్
ధనదేశా కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౭౬.

శా॥ కాకుల్మున్గును నేను మున్గకను; కొంగల్చే యుధ్యానంబుమి
థ్యాకల్పంబుగ నేను ధ్యానపరతం దాల్తుంగదా; బూడిదన్
వీకంబూయుదుమఁ బూయుగాడిదయు నే భేదంబుఁ గాన్పింపద
య్యా కృష్ణా! కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౭౭

మ॥ తలక్రిందయ్యెను నీచరిత్రమది వింతన్నీవు శ్రీవేంకటా
చలమందున్ బయి భార్యక్రిందుగను వాసంబొప్పఁగాఁజేసి, యీ
కురుమూర్తిన్నతి నెత్తిబెట్టుకొన నీకుంగల్గె నేలయ్య, నీ
కలవాటా కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౭౮

మ॥ కురవల్ మూఢులు, భక్తిహీనులును, మూర్ఖుల్, వారి రక్షించుచే
పరమప్రేమకుగుర్తు; జ్ఞానులకుఁ జెప్పంగానదేలా? సమా
దరమొప్పన్నిరుపేదఁ బ్రోచుటయెగాదా గొప్ప; సూనిర్మలా
త్మ, రమేశా, కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౭౯.

మ॥ అడవింబుట్టినచెట్లఁ బెంచునెవఁడయ్యా, నింగి నాపత్తులం
గడుపేర్మింగని సాకునెవ్వఁ; డిఁక భూగర్భంబునం గప్పనె

శా॥ నీవున్నేనను నొక్కటే యనఁగ యత్నింతుర్విమూఢాత్ములా
హా వాలాయముఁబుట్టి చచ్చు జనులయ్యా! 'సోఽహ' మన్మాటనే
లావాసింగను, నీపదాబ్జముల మ్రోలన్మ్రొక్కుచుంగాంతు భ
ద్రావాప్తిం గురుమూర్తినాథ సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. 3౫.

మ॥ గుణముల్లేవఁటనీకు, వాఁకిని నీకున్వ్యాపిలేదంట; తా
మణుమాత్రంబును బాపసంగతికిఁ బోరంటోయి యో
ద్గుణసంపన్న యదెట్లొ? పాపి నిఁక నీకున్భక్తుఁడం, జేతువం
దనమున్ శ్రీకురుమూర్తినాథ సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. 3౬.

శా॥ "సోఽహం" "తత్త్వమసీ" తివాక్యములచే సత్యంతమున్నిన్ను కే
యూహోల్పన్నుచు మోసపోదురుగదా యుత్సాహసంపూర్ణులై
సౌహార్దంబున నిన్ను జేరి భజియింపన్నాకుఁ గూర్పంగలే
వా హాయిం గురుమూర్తినాథ సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. 3౭

శా॥ దేవుండై గురువున్నహీయనెదునా దిట్టల్దురాచారపుం
బ్రోవుల్మన్నను మిన్నుఁగానక తుదిం బొందంగఁబో రొక్కుడు
న్స్వీయన్నారక ఘోరబాధలను, నం జేర్పంగఁబోకోయి, భ
క్తావాసా, కురుమూర్తినాథ సురవంద్యా! పాహి, పాహి, ప్రభో! 3౮

మ॥ ఖరముల్బాడిదలోనఁ బొర్లినను, గాకంబుల్సదాస్నానత
త్పరతన్మించిన, నెడ్లకుంజూరకల నైవ్వంగ, నిష్ఠాతిని
ర్భరముల్గావని; బాహ్యవేషములు వ్యర్థంబుల్ భవద్భక్తి యే
ధరహెచ్చుం గురుమూర్తినాథ సురవంద్యా! పాహి, పాహి,ప్రభో. 3౯.

శా॥ శీలంబుంగుణముంగలట్టి పురుషుల్సేవింపఁగానేస్తు, రే
వేళంబట్టైలుతీర్చి బొట్టులిడుచుం జేరాసనల్లాడునా
లీలాచారులకేలఁగల్గు భగవల్లీలానుమోదంబు, రా
ధాలోలా కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౪౦.

మ॥ జపముల్, హోమములుం, దపంబులును, నిస్సారంబులెవ్వేళ, నీ
యుపచారంబులఁ జిత్తమున్నిలిపి, య త్యుత్సాహసంపన్నులై,
యెపుడుం బేనులఁగాంచి యొప్పుటయె తా నిష్టార్థసంసిద్ధికా
త్తపథంబౌఁ గురుమూర్తినాథ సురవంద్యా! పాహి, పాహి, ప్రభో ౪౧

శా॥ పశువైపుట్టుట మేలు మానవుఁడు నీ పాదార్చనాసక్తిలే
కళవంబై మనుకంటె; నాపశువు నొక్కండైన నీచింతనా
వశచిత్తంబునఁగాదె ముక్తిమగతిం బ్రాపించు; వద్దయ్య దు
ర్దశనాశా కురుమూర్తినాథ సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. ౪౨.

శా॥ దానంబు, ల్జపముల్, తపంబులును, నిత్యస్నాన సంధ్యాదు లే
లా, నీసేవలఁజేసి, నిందలఁచి, నీ కైసర్వమున్వీడి, తా
నానందాశ్రుసుపూర్ణ నేత్రయుగళుండై చూడలేకున్న, ని
త్యానందా, కురుమూర్తినాథ! సురవంద్యా! పాహి,పాహి, ప్రభో. ౪౩.

శా॥ నీతుల్ చెప్పఁగవచ్చుఁగాని మదిలో నిన్నెంచి, ధ్యానించి, ని
ర్భీతిం దానొకఁడైన సత్యపథవర్తిత్వంబున న్మించినన్
ఖ్యాతింజెందఁడె? యల్లెయుంచి సను నెకాలంబుఁ జేకూర్పు వి
ఖ్యాతిన్ శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహి, పాహి, ప్రభో. ౪౪

మ॥ నుతియింపంగను, జేతులెత్తఁగను, నిన్నుంబూజసేయంగనే
ర్పితి; యాత్ర, వ్రత, దానముల్ సలిపి తిస్సీ! చిత్తమొక్కింతని
ల్పితి నన్మాటయె లేదు, కొట్టినయిటి న్విశ్వేశమన్నింపుము
ద్ధతునిన్నన్ గురుమూర్తినాథ! సురవంద్యా! పాహి, పాహి,ప్రభో. ౪౫

మ॥ విపరీతంబగు నీప్రపంచమున నేవేళన్నదా చాను ల
ల్పపువారెప్పుడు బాధపెట్ట, పడియుబ్బందినమ్మనంబంగు, బా
పపుఁద్రోవంబడకుండ నిన్నె తవుల న్వాంఛింపఁజేఁ జిక్కవ
య్య, పరాకా? కురుమూర్తినాథ సురవంద్యా! పాహిపాహి,ప్రభో. ౪౬

మ॥ ఇదిగో యిచ్చటడాగినావె గుహలో నీశా, కనుంగొంటిలే
పదపద్మా యిట గోపికాజనముతో బాలుండు లేడంచుఁజె
ప్పెదలే యమ్మయశోదతో, నయిన నీ వేమిచ్చెదో తెల్పుమా
యదుబాలా కురుమూర్తినాథ సురవంద్యా! పాహి,పాహి,ప్రభో. ౮౭

మ॥ ఇదిగో యిచ్చట డాగినావె గుహలో నీశా కనుంగొంటి ప
ట్టెద మాతావినిబట్టి చేరదొకో పుష్పంబుగ; శరీరంబు నె
మ్మదిగా డాచిన నేడడాగు మహిమల్ మన్నించి చేకొమ్ము నా
థ! దయాబ్ధీ! కురుమూర్తినాథ! సురవంద్యా! పాహి,పాహి,ప్రభో. ౮౮

మ॥ ఇదిగో యిచ్చట డాగినావె గుహలో నీశాకనుంగొంటి, నీ
మదిలో ని న్నదలం గలాఁడ నని వేమాఱుం దలంపంగఁబో
యెదవేమో, యివె భక్తిరజ్జువులు నీ యిష్టమ్ము తర్వాత నే
మదియౌనో, కురుమూర్తినాథ! సురవంద్యా! పాహి,పాహి,ప్రభో. ౮౯

మ॥ ఇదిగోయిచ్చట డాగినావె గుహలో నీశా! సమానుండఁగా
నిదియు న్నఖ్యాతఁబెంపవేమొ? యయిన న్నీతో సమానుండనే
కద, శ్రీభర్తవైన నాకుఁ గలదెకాలంబును న్భక్తిసం
పద యోయీ కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి,ప్రభో. ౯౦

మ॥ ఇదిగో యిచ్చటడాగినావె గుహలో నీశా కనుంగొంటి నే
వదలంబో నిఁక, నప్పగాఁ గొనుచు నాథ క్తిం, గిరింజొచ్చితి
చ్చెదవా వడ్డిని ముక్తినైన, నిఁక నీసిగ్గెల్లయుం దీసెదం
గద యోయీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౯౧

శా॥ లుబ్ధాగ్రేసరచక్రవర్తివయి తే లోపమ్మువాటిల్లె, ప్రా
రబ్ధంబో గిరిడాగ భక్తజనసంరంభంబు వీక్షించి, నీ
లుబ్ధత్వంబును జాటెదన్ భువిని వీలుంజూచి రాకున్న, ము
క్త్యబ్ధీశా, కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౯౨

మ॥ గిరిలో నెందుకు డాగినావొ తెలిసెన్ గేహంబునందెప్పుడుం
దిరుగంజొత్తురు భక్తు, లింక సతితోఁ దియ్యంబునన్ముచ్చటల్
జరపం దీరిక లేదు నీకయిన గానీ నన్ను రానిమ్మ నీ
దరికిన్ శ్రీ కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౪౩.

మ॥ కిటివై శ్రీ నరసింహమూర్తివయి శక్తిం దుష్టులంగూల్చి, యం
తటఁ జాలించితి; కాని, యద్రి గుహల న్నానావినోదక్రియా
పటుమోదంబును బొంద లేదనుచు నిప్పాటంగుహ న్నిల్చినా
వఁటకాదా కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౪౪

మ॥ అలవైకుంఠపురంబునం గలుగ ధావంతైన చో నెప్పుడుం
గలయన్నిండెను భక్తసంహతులచేఁ గానన్ స్థలంబొక్కటీ
యిలవైకుంఠముగాఁగ నిల్పుటకునై యిత్యద్రినుందంచు నేఁ
దలఁతున్ శ్రీ కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౪౫.

మ॥ అరుదౌనట్టుగ నద్రి నిల్చితివి భద్రాకారముందాల్చి, ము
క్కర వంశంబును భూమిపైఁ జిరయశ, స్కల్పంబుగా నిల్పి, నీ
పరమప్రేమను జూపి కాఁచుటకునై భద్రంబులం గూర్చు మా
దరమొప్పం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౪౬

మ॥ గుహలో నెందుకు డాగినావొ యిప్పుడే గుర్తించితిన్నాథ, నీ
మహిమం గానఁగలేక నమ్రితను నిన్మన్నింపఁగా రాని వా
రిహమందుం దలవంచి కాంచుటకునై యీయెత్తునుం బూనితో
యహినాథా కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౪౭.

మ॥ ♦ సరిగా నీపని సాగనీ గరిప, దా, సాగారి సద్ధామ! మా
గరిమన్ సామ నిధానిగా, సమపథంగా సాని నీసారి; మా
దరి గానీ మఱిదారి; సన్నిగమపా! దాసాగ! మాపా! సదా
దరమొప్పం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౪౮

♦ గరిప=గరుత్మంతునికి ప్రభువా; సన్నిగమపా=శ్రేష్ఠములైన వేద

వ్వఁడు రక్షించును; నీవునుండగను నివ్వన్ లాగికొ నేరికిం
దరమే శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౦

శా॥ ఏమో, యెచ్చటనో, యదెట్టులనో, తా నెవ్వాఁడెఱుంగు న్మరిన్
మోమోటంబొకొ కాలకింకరులకున్ మెప్పో, కుమో, యన్న వా
రేమీ యూరకయుండుదో భయముచే నేద్వంగ దిక్కౌను నీ
నామంబే కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౧

శా॥ అయ్యో మొన్ననె పెండ్లియయ్యెనన, భాగ్యంబెల్లఁ బోనాడలే
నయ్యో యన్నను, క్షేత్రమందిరమునం దావాసమో యన్న, నే
వెయ్యేఁటుల్గాని యిత్తునన్న నిఁకఁ దప్పింపంగ శక్యంబె, చా
వయ్యా శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౨.

శా॥ చేతంజిక్కియెయున్న వాని నిను నే సేవింప కిందెందునో
భీతిందిమ్మరు మూఢమానసుఁడ; తెల్వినీఁడి గొల్లంపు తాఁ
జేత న్మేఁకను బట్టి దానికయి గాసి నీదులందిర్గినన్
భాతిన్ శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨3.

మ॥ నిలువంజాలదొకింత యొక్కెడ; దా నిత్యంబు మోహాటవిం
జరియించున్; యువతీస్తనంబులను కొండల్బట్టిపారాడు; నీ
యిలయంతం దిరుగాడు చిత్తమును నా యీ కోతి బంధింపఁగాఁ
దరమౌనా కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౪.

మ॥ సరియే కోటి మిణుంగురుల్ రవికి; నక్షత్రంబులెన్నైనను
న్సరియే చంద్రుని కెన్న; జాతిమణికి న్గాజాత్య మే తాళ్ళకున్;
సరియే చిల్లరదేవతల్ దివిజరక్షాదక్షుఁడా నీకు నె
త్తరినైనం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౨౫.

శా॥ మంటల్లేచు నెఱుంగు బింబమున; సంద్రం బెన్నదే నింకు నే;
దంటల్వీరులు భీతిఁజెందుదురు యుద్ధంబందు; నీపాదపున్

జంతు స్వామిక్ నీ [illegible] సందేహముం బోదు నే;
దంటా శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౫౬.

మ॥ కలుషధ్వాంత దివాకరం; బమృతమార్గ స్వచ్ఛదీపంబు; ని
శ్చల తాపత్రయ దావపావకము; సంసారాబ్ధిపోతంబు; ని
ర్మల కల్యాణ ఫలప్రదంబగును నీనామంబహో భక్తవ
త్సల ! శ్రీశా ! కుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౫౭.

శా॥ శ్రేయస్సాధకమై, తపఃఫలదమై, క్షేమంకరంబౌచు, దీ
ర్ఘాయుర్వర్ధనమై, రుజాపహరమై, యారోగ్యసంధాయియై,
శ్రీయుం గీర్తియు నీయఁజాలుఁగద నీసేవామహత్వంబు సు
స్థాయిన్ శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౫౮.

మ॥ చలిపందిళ్లొనరించియుం జెరువులన్ సత్రాన్నముల్ పెట్టియున్
గొలఁకుల్ద్రవ్వి యనాథమానవులకై గూర్మిందగంజూపి ని
శ్చలతన్ నీ పదభక్తి వీడక సదాచారుండు ముక్తిం గొనం
గలఁడోయీ కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౫౯

శా॥ స్వామీ నీదుమహత్త్వముల్దెలియఁగా శక్తుండఁగానయ్య, వి
ద్యామూఢుండ, జడుండ, నీచుఁడను, వీతప్రజ్ఞుఁడన్, దేవ, నీ
సామర్థ్యంబు విరించిముఖ్యులయినం జర్చింపఁగాలేరు, లీ
లామూర్తీ కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౬౦.

మ॥ కలుషాభీల దురంతశోక భవదుఃఖంబుల్ నివారించి, యు
జ్జ్వల కల్యాణ పరంపరాన్వితునిఁగా సౌభాగ్యవర్ధిష్ణుఁగాఁ
గలితశ్రీనిధిగా నొనర్పఁగదవే, కల్యాణమూర్తీ, విని
ర్మలవేషా, కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౬౧.

శా॥ ఆధి వ్యాధి సమావృతుండ భవభారాధీనుఁడన్, దీనుఁడన్,
బాధాయుక్తుఁడ, నే నకించనుఁడ, దుష్పాపాకులస్వాంతుఁడన్,
క్రోధాద్యావృతుఁడన్, జడుండఁ, శఠుఁడన్, క్రూరుండ, కష్టుండ, నో
నాథా శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౨.

శా॥ నీకన్నన్మఱి దైవ మెవ్వఁ డిలలో నీకన్న దిక్కెవ్వఁడు
న్నీకన్నం బ్రభు వెవ్వఁ డార్తిహరుఁడు న్నీకన్న నెవ్వండు, నీ
వాకాశంబున, భూమి, నెల్లయెడలన్ వ్యాపించి రక్షింతు వా
నా కాదా కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧3.

మ॥ భృగుపాదోపహతిం జలింపక మునిం బ్రేమించి పాదంబులొ
త్తఁగఁ గోపించి రమావధూమణియు నిందాలాపముల్జేసి పో
వఁగ నీవున్ గరవీరపట్టణము క్రేవన్ శేషశైలంబుపైఁ
దగ నిల్తో కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౪.

శా॥ పుట్టన్నిల్వఁగ బ్రహ్మయు న్సురలు గోవుల్గాఁగ జన్మించి, నీ
పొట్టం బాలను పోయ, గొల్లఁడు నినుం బుద్ధిన్విచారింపకే
కొట్టన్ రక్తము కాల్వలయ్యె నపుడా గొల్లందు తాఁజచ్చె నిన్
బట్టంగా కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౫.

మ॥ గురుఁడున్ గాయము మాన్ప నీకు నటనా కొండ న్వరాహంబుతో
డ రహిం బోరియు నిల్చి, యొక్కయెడ వేఁటన్ నీవు పద్మావతిన్
స్థిరవృష్టిం గనుగొంచు నామెపయిఁ బ్రీతిన్నిల్పి నిల్పోపవై
తి యుదారం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౬.

మ॥ వకుళం బంపఁగ నామె రాజతనయా ప్రస్తావనం జేయుచున్
సకియల్ జెప్పఁగ నామె మోహమును, నీ సాన్నిధ్యమం దెంచె; నే
డుకతోఁ బుల్కసిరూపునం జని నాటోపంబున న్నాతియొ
ద్దకు నోయీ కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౭

మ॥ అట నా కాంతకు నా మెతల్లికిని సత్యామోహముం గూర్చి, ము
చ్చటలం జెప్పుచు శ్రీనివాసునకు నిచ్చం గన్య నిమ్మన్న, వా
రట శ్రీవేంకటశైలవాసివగు నీ కారాధనల్జేసి రం
తట వేడ్కం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౯౮

శా॥ నీ కల్యాణమహోత్సవంబు కడు నిర్నిద్రంబుగా బ్రహ్మయుం
న్నాకేశుండును నాదిగా సకల సన్నాహంబుతోఁ జేయఁగా
వీకం బ్రేయసి పొందుఁగూడి యిటు సర్వేన్ భక్తులం గాచుచున్
వైకుంఠా, కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౯౯.

మ॥ కురవగ్రామనివాసి కుమ్మరియు నీకున్ భక్తుఁడు న్నిత్యముం
దులసీదామము మృణ్మయుం బొసఁగ సంతోషించి యావ్వానికిం
బరమప్రేమను ముక్తినిచ్చితివి; నీ వాత్సల్య మేమెంచఁగాఁ
దరమా శ్రీకుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౦౦

మ॥ కురవగ్రామమునందుఁ గుమ్మరికి వైకుంఠా భవద్రూప ము
చ్చెరువొప్పం గనఁజేసి యంత నిలువన్ సిద్ధించెఁ గుమ్మర్త్రినా
మరుదాపే, రది దివ్యమై యొసఁగు సేవ్యంబై పవిత్రంబునై
నరమిత్రా, కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౦౧.

శా॥ దేవా యీజగమెల్ల పాపమయ, మాధివ్యాధి సంపూర్ణ, మీ
క్ష్మావాసంబు, సమస్తదుర్గుణకుల వ్యాలోలమై తోఁచెడిన్
నీవాత్సల్యముఁ జూపి ప్రోవవలె మన్నింపన్వలె న్నాథ, భ
క్తావాసా కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౦౨.

మ॥ జగమెల్లన్నిదురించు నింక జగదీశా, మేనులుం బొన్నపైఁ
దగ్రాలున్ స్పృహతప్పి, రక్షణ మనంతా కూర్పవే; తెల్వియుం
దగ నిక్కేమియుఁ గానకుంటిమి, క్షమింపం గావలెం జుమ్మ, మా
వగరా దో కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౦౩.

మ॥ ఇదిగో బల్బుల తెల్లవారినది నీ యిష్టప్రకారంబుఁ జే
సెద నా కృత్యముల న్మహాప్రభువ నిం జింతించి సేవించుచుక్
మదిలో నించుక ప్రేమఁజూపి కరుణింపం గావలెం దాసు న
య్యా దయాబ్ధీ కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి,ప్రభో. ౧౦౪.

మనుజుల్ శత్రువులౌఁ గూలి, తెల్విపిడి నెయ్యం బండియుండంగ, నే
రాజో [illegible]మర్థుకైన శక్తి యుడుగన్, హైన్యస్థితిం బొంద, నీ
వే నన్ను న్మతి యెల్లలోకమును వెన్వెంటం దగంగాచి త
య్యా, నీవో కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౦౫

కరుణాసాగర నీవు కల్గ మది నింక న్నాకు జంకేల, నీ
పరమప్రేమయు నాయెడంగలుగ నాపన్నుండఁ గానేల; ని
ర్భరమౌ నీ కృప గల్గ నించుక ననుం బాధింపఁగా నేర ర
వ్యాయ యేయుం గురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో ౧౦౬

మ॥ నమ్మేవాఁడయితే జనుండు చెడఁ డన్నా, నమ్మకున్నట్టి నాఁ
డెమ్మార్గంబుననైన బాగుపడఁడోయీశా, సదా నీదుధ్యా
నమ్ముం జేకుఱఁ జేయుమయ్య వదలంగాఁబోను నీ పాదప
ద్మమ్ముల్ శ్రీకురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి,ప్రభో. ౧౦౭

ఛందోవ్యాకరణాదిసంగతులు పూజ్యంబయ్యు, నీపైన భ
క్తిం దాఁ జేతము నిక్క దగులొన్నఁగఁ బ్రీతిం గూర్చినా నెట్టులో
నిర్దార్హంబని తోఁచు కీకృతిని, మన్నింపందగున్ శాశ్వతా
నందా శ్రీ కురుమూర్తినాథ! సురవంద్యా! పాహిపాహి, ప్రభో. ౧౦౮

శ్రీసుజనరంజనీముద్రాక్షరశాల, రాజమండ్రి.

కేయూరబాహుచరిత్రము

13372